

## ఆదేశాలు పాటిస్తారా? ధిక్కారం కేసు ఎదుర్కొంటారా?

(మొదటి పేజీ తరువాయి)

రాసింది. ఈ కేసులో ప్రతివాదులుగా ఉన్న ఎమ్మెల్యేలు సైతం అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, అకాల వర్షాల నేపథ్యంలో వరద సహాయక చర్యల్లో పాల్గొనడం కారణంగా నియోజక వర్గాల్లోనే ఉండాల్సి వస్తోందని, మరో ఎనిమిది వారాల సమయం ఇవ్వాలని ఆ లేఖలో విజ్ఞప్తి చేసింది. ఎమ్మెల్యేల అనర్హతపై విచారణలో స్పీకర్ ఉద్దేశపూర్వకంగానే తాత్సారం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీంకోర్టులో కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై కోర్టు ధిక్కార చర్యలు తీసుకోవాలని అందులో కోరారు. పది మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మరో పిటిషన్ దాఖలు చేశారు. గడువు కోరుతూ స్పీకర్ దాఖలు చేసిన పిటిషన్‌తోపాటు బీఆర్ఎస్ రెండు పిటిషన్లు కలిపి సోమవారం భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్, జస్టిస్ అంజారియాలతో కూడిన ధర్మాసనం విచారించింది. అసెంబ్లీ స్పీకర్‌కు అనర్హత పిటిషన్లపై విచారణను ముగించాలనే ఉద్దేశం లేదని, కావాలనే తాత్సారం చేస్తున్నారని బీఆర్ఎస్ తరఫున సీనియర్ న్యాయవాది ఆర్యమ సుందరం ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. సీనియర్ న్యాయవాదులు అందుబాటులో లేనందున విచారణను వాయిదా వేయాలని ప్రభుత్వం తరఫున స్టాండింగ్ కౌన్సిల్ శ్రవణ్ కోరారు. ఉదయమే ఒకసారి పాస్ ఓవర్ అడిగితే ఇచ్చామని, ఇంకెన్ని సార్లు ఇవ్వాలని సీజేఐ అసహనం వ్యక్తం చేశారు. ఎండ్ ఆఫ్ ది బోర్డు(రోజులో చివరి కేసుగా) విచారించాలని శ్రవణ్ అభ్యర్థించగా, సీజేఐ తిరస్కరించారు. రెండు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని ఆదేశాలిస్తామని చెప్పారు. ఈ నేపథ్యంలో శ్రవణ్ వాదనలు వినిపించడం ప్రారంభించారు. నలుగురు ఎమ్మెల్యేలకు సంబంధించి విచారణ పూర్తయిందని, తీర్పు ఇవ్వాల్సి ఉందని తెలిపారు. ''పది మంది ఎమ్మెల్యేలకు సంబంధించిన అనర్హత పిటిషన్లపై రోజువారీ విచారణ జరపాలని గతంలోనే చెప్పాం కదా?'' అని సీజేఐ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీనియర్ న్యాయవాది ఆర్యమ సుందరం కలుగజేసుకుని, నలుగురు ఎమ్మెల్యేలకు సంబంధించి కూడా స్పీకర్ మూడు వారాల క్రితం తన నిర్ణయాన్ని రిజర్వ్ చేశారని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. మరో నలుగురికి సంబంధించి ఆధారాలన్నీ సమర్పించినా విచారణ తేదీలు ఇవ్వలేదని తెలిపారు. ఫిరాయింపు వ్యవహారంలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న మరో ఇద్దరు ఎమ్మెల్యేలు స్పీకర్ నోటీసులకు కనీసం కౌంటర్ కూడా దాఖలు చేయలేదని వెల్లడించారు. స్పీకర్ కావాలనే కాలయాపన చేస్తున్నారని, అనర్హతపై నిర్ణయం తీసుకునే ఉద్దేశం ఆయనకు లేదని ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు. కోర్టు ఆదేశాలను ఏ మాత్రం లెక్కచేయలేదని, దీనిని అత్యంత తీవ్రంగా పరిగణించాల్సిన అవసరం ఉన్నదని, స్పీకర్‌కు కోర్టు ధిక్కరణ నోటీసులు ఇవ్వాలని కోరారు. స్పీకర్ కార్యాలయం తరఫున మరోసారి శ్రవణ్ వాదనలు వినిపించేందుకు సిద్ధమయ్యారు. ఈలోగా సీనియర్ న్యాయవాదులు ముకుల్ రోహత్గి, అభిషేక్ మను సింఘ్వి కోర్టు హాలుకు చేరుకున్నారు. అభిషేక్ సింఘ్వి వాదనలు వినిపిస్తూ, హైదరాబాద్‌లో వరదల కారణంగా 10 రోజులు ఆలస్యం అయిందని, విచారణ పూర్తి చేయడానికి మరో ఎనిమిది వారాల సమయం ఇవ్వాలని ధర్మాసనం ఎదుట అభ్యర్థించారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు 20 మంచి నిర్ణయాలు తీసుకున్నామని, మరో ఎనిమిది, తొమ్మిది వారాల సమయం ఇస్తే మరింత పురోగతి సాధ్యమని తెలిపారు. సింఘ్వి అభ్యర్థనపై సీజేఐ, జస్టిస్ బీఆర్ గవాయి అసహనం వ్యక్తం చేశారు. ''10 మంది ఎమ్మెల్యేల ఫిరాయింపునకు సంబంధించి రోజువారీగా విచారించాలని గత ఆదేశాల్లో స్పష్టం చేశాం.

## బంగ్లా మాజీ ప్రధాని హసీనాకు ఉరిశిక్ష

**ఢాకా:** ఢాకా అల్లర్లకు కారణమంటూ బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనాకు అక్కడి కోరటు ఉరిశిక్ష విధించింది. దశాబ్దా పాటు ఆ దేశ రాజకీయ చరిత్రను తానై నడిపించిన ఆమెను 'ఉక్కు మహిళ'గా వ్యవహరిస్తుంటారు. కానీ, తన హయాంలో ఏర్పడ్డ బ్యునలే.. ఇప్పుడు ఆమెకు మరణశిక్ష విధించింది. ఇటీవలి అల్లర తరవాత ఆమె భారత్‌లో ఆశ్రయం పొంది ప్రవాస జీవితం గడుపుతున్నారు. ఆమె ప్రభుత్వం అసమ్మతిని అణచివేసిందని, మీడియాపై ఆంక్షవిధించిందని, ప్రతిపక్ష నాయకుఅరెస్టు చేసిందని, భద్రతా శక్తు అధికారాపెంచిందనే ఆరోపణవచ్చాయి. 2024లో స్వాతంత్య్ర పోరాట వీరు ప్లికు ప్రభుత్వ ఉద్యోగాల్లో కోటాకు వ్యతిరేకంగా మొదలైన విద్యార్థి నిరసనచివరికి దేశవ్యాప్త తిరుగుబాటుగా మారాయి. ఈ నిరసనలే హసీనా పాఅంతం చేశాయి. ఆమె ప్రభుత్వం చేపట్టిన భద్రతా చర్య వ్ల హింస పెరిగింది. ఇది జులై తిరుగుబాటుగా మారింది. ఈ అల్లర్లలో 1,400 మంది వరకు మరణించారని ఐక్యరాజ్యసమితి మానవ హక్కు కార్యాం నివేదించింది. ఆందోళన కారణంగా హసీనా అధికారం నుంచి వైదొగి భారత్‌లో ఆశ్రయం పొందాల్సి వచ్చింది. అనంతరం బంగ్లాలో మహ్మద్ యూనస్ నేతృత్వంలో ఏర్పడ్డ మధ్యంతర ప్రభుత్వం 'అంతర్జాతీయ నేరా బ్యునల్'ను పునరుద్ధరించింది. యుద్ధ నేరాకు ప్పాడిన వారిని విచారించేందుకు ఆమే ఒకప్పుడు దీన్ని ఏర్పాటు చేసింది. ఇప్పుడు అదే బ్యునల్ 2024 నాటి అల్ల విషయంలో హసీనాపై మానవత్వానికి వ్యతిరేకంగా చేసిన నేరా ఆరోపణమోపింది. నె తరబడి విచారణ జరిపి సోమవారం మరణశిక్ష విధించింది. తన ఎదుగుదకు తోడ్పడిన దేశమే ఇప్పుడు తన పతనాన్ని శాసించడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు హసీనా. భారత ఆశ్రయంలో ఉంటూ సరిహద్దు ఆవ ఉన్న బంగ్లాదేశ్ భవిష్యత్తుపై మథనపడుతున్నారు. తనకు విధించిన మరణ శిక్షను ఖండించారు. తీర్పు మోసపూరితమన్నారు. అక్కడి ప్రభుత్వమే కుట్రపూరితంగా తనకు శిక్ష పడేలా చేసిందని ఆవేదన చెందారు. తనను తాను నిరూపించుకోవడానికి కోర్టు అవకాశం ఇవ్వలేదని వాపోయారు. నాటి తూర్పు పాకిస్థాన్‌లోని తుంగిపారాలో 1947 సెప్టెంబరు 28న షేక్ హసీనా జన్మించారు. తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్ ఆ దేశ స్వాతంత్య్ర పోరాటంలో కీకంగా వ్యవహరించి జాతిపితగా నిలిచిపోయారు. ఢాకా విశ్వవిద్యాం నుంచి బెంగాలీ సాహిత్యంలో హసీనా మాస్టర్స్ డిగ్రీ పూర్తి చేశారు. ఆ సమయం లోనే విద్యార్థి రాజకీయాల్లో చురుగ్గా పాల్గొన్నారు. 1968లో అణు శాస్త్రవేత్త ఎం.ఎ.వాజెద్ మియాను వివాహం చేసుకున్నారు. రాజకీయాకు భిన్నంగా ఆయన విద్యావేత్తగా నిరాడంబర జీవితం గడిపారు. 2009లో ఆయన మరణించే వరకు ఆమెకు తోడుగా ఉన్నారు. వారికి సజీబ్ వాజెద్ జాయ్ అనే కొడుకు, సైమా వాజెద్ పుతుల్ అనే తురు ఉన్నారు.





# పెను విషాదం

(మొదటి పేజీ తరువాయి)

అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉమ్రా యాత్రలో భాగంగా 54 మంది బృందం ఈ నెల 9న హైదరాబాద్ నుంచి జెడ్డాకు వెళ్లింది. ఈ నెల 23 వరకు వివిధ ప్రాంతాలను సందర్శించుకునే విధంగా వారు పర్యటనను రూపొందించుకున్నారు. ఆదివారం మక్కా యాత్రను ముగించుకున్న తర్వాత 46 మంది మదీనాకు బస్సులో బయలుదేరారు. మిగతా 8 మందిలో నలుగురు మక్కాలోనే ఉండగా.. మరో నలుగురు మదీనాకు కారులో వెళ్లారు. అయితే యాత్రికులు ప్రయాణిస్తున్న బస్సు.. మదీనాకు 25 కిలోమీటర్ల దూరంలోని ముఫ్రిహాత్ వద్ద డీజిల్ ట్యాంకర్‌ను ఢీకొట్టింది. దీంతో మంటలు చెలరేగి 45 మంది కాలి బూడిదైపోయారు. బస్సులో ప్రయాణిస్తున్న అబ్దుల్ షోయబ్(25) మాత్రం గాయాలతో బయటపడ్డాడు. అతను మదీనాలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు హైదరాబాద్ సీపీ సజ్జనార్ విలేకరులకు తెలిపారు. 45 మందిలో 44 మంది హైదరాబాద్ వాసులు కాగా.. ఓ వ్యక్తి హుబ్లీకి చెందిన వారని తెలంగాణ హజ్ కమిటీ తెలిపింది. మృతులు హైదరాబాద్‌లోని మల్లేపల్లి, బజార్‌ఘాట్, ఆస్ఫనగర్ వాసులని పేర్కొంది. మృతుల్లో 18 మంది మహిళలు, 17 మంది పురుషులు, 10 మంది చిన్నారులు ఉన్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. విద్యానగర్‌లోని ఒకే కుటుంబానికి చెందిన 18 మంది మరణించారు. టప్పాచబుత్రలోని ఓ కుటుంబానికి చెందిన ఆరుగురు, మొఘల్‌కానాలోని ఓ కుటుంబానికి చెందిన ఐదుగురు, జిర్రాలోని ఒకే కుటుంబానికి చెందిన నలుగురు మరణించిన వారిలో ఉన్నారు. మొత్తం నాలుగు ప్రైవేట్ ట్రావెల్ ఏజెన్సీల ద్వారా వెళ్లారని, ఎవరూ హజ్‌హౌస్ ద్వారా వెళ్లలేదని హజ్ కమిటీ స్పష్టం చేసింది. ఇది హజ్ యాత్రకు వెళ్లే సమయం కాదంది. ఉమ్రా యాత్రకు ఎప్పుడైనా వెళ్లవచ్చని తెలిపింది. హజ్ యాత్రకు, ఉమ్రా యాత్రకు సంబంధం ఉండదని వివరించింది. కాగా, సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో తెలంగాణ సచివాలయంలోనూ కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. వివరాల కోసం 79979 59754, 99129 19545 నంబర్లలో సంప్రదించాలని అధికారులు సూచించారు. రోడ్డు ప్రమాద బాధితుల కోసం హైదరాబాద్ పోలీసుల ఆధ్వర్యంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, 040 27852333 లేదా ఇన్‌స్పెక్టర్ జాకీర్ హుస్సేన్ 87126 60381ను సంప్రదించాలని సీపీ సజ్జనార్ చెప్పారు. ప్రమాదస్థలికి హుటాహుటిన చేరుకున్న సౌదీ సహాయక బృందాలు మృతదేహాలను మదీనాలోని 3 ఆస్పత్రుల్లో ఉన్న శవాగారాలకు తరలించారు. మృతుల వివరాలను తెలుసుకోవడానికి జెడ్డాలోని భారత కాన్సుల్ జనరల్ ఫహాద్ ఖాన్ సూరి, ఇతర ఉన్నతాధికారుల బృందం మదీనా చేరుకుంది. మృతదేహాల గుర్తింపు, అంత్యక్రియలను వీలైనంత త్వరగా జరిపించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఫహాద్ ఖాన్ తెలిపారు. సౌదీ రోడ్డు ప్రమాద మృతుల కుటుంబ సభ్యులను సోమవారం మంత్రి అజారుద్దీన్ పరామర్శించారు. హైదరాబాద్‌లోని ఆస్ఫనగర్, నటరాజ్‌నగర్‌లోని అబ్దుల్ ఖాదర్, మహ్మద్ అలీల కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు.

# తొలుత పంచాయతీ ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, అంతకుముందు మంత్రి వివేక్ వెంకటస్వామి మీడియాకు వెల్లడించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల రిజర్వేషన్లు 50 శాతానికి మించకూడ దన్న సుప్రీంకోర్టు ఆదేశాలు, రిజర్వేషన్లపై హైకోర్టు నుంచి వచ్చిన ప్రభుత్వ వ్యతిరేక తీర్పు నేపథ్యంలో బీసీలకు పార్టీ పరంగా 42శాతం సీట్లు కేటాయించాలని మంత్రి వర్గం నిర్ణయించిందని మంత్రి పొంగులేటి తెలిపారు. గ్రామాల్లో పాలన వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమవుతున్న నేపథ్యంలో వీలైనంత తొందరగా పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని నిర్ణయం తీసుకుందన్నారు. 15వ ఆర్థిక సంఘం కాలపరిమితి 2026 మార్చి 31తో ముగియనుందని, ఆలోగా పంచాయతీ ఎన్నికలు పూర్తి చేయకపోతే గ్రామాలకు రావాల్సిన నిధులు దాదాపు రూ.3 వేల కోట్లు రాకుండా పోతాయని అన్నారు. అందుకే ఈ డిసెంబరులోనే ఎన్నికలు పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేయాలని మంత్రివర్గం అధికారులను ఆదేశించిందన్నారు. ఇప్పటికే హైకోర్టు ఇచ్చిన తీర్పు, అన్ని వర్గాల రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదన్న సుప్రీంకోర్టు సూచనల మేరకు ఎన్నికలకు వెళ్లాల్సి ఉందన్నారు. ప్రభుత్వం నియమించిన డెడికేటెడ్ కమిషన్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించవచ్చంటూ సిఫారసు చేసిందని, దాని ఆధారంగానే ఎన్నికల ప్రక్రియ కూడా మొదలైందని తెలిపారు. అయితే కోర్టు కేసులతో ఈ ప్రక్రియ అర్ధాంతరంగా నిలిచిపోయిందన్నారు. ఇప్పుడు ఎన్నికలకు వెళ్లాలంటే 50 శాతం మించకుండా రిజర్వేషన్లను అమలు చేయాల్సి ఉంటుందని, అందుకే మరోసారి డెడికేటెడ్ కమిషన్ నుంచి వివరాలు తెప్పించుకోవాల్సి ఉంటుందని చెప్పారు. గ్రామ పంచాయతీ సర్పంచి, వార్డు సభ్యుల రిజర్వేషన్ల సంఖ్యపై డెడికేటెడ్ కమిషన్ నుంచి నివేదిక కోరాలని క్యాబినెట్ తీర్మానం చేసిందన్నారు. వారంలో ప్రక్రియను పూర్తి చేసి, క్యాబినెట్ ఆమోదం పొందాలని సూచించిందనిరు. బీసీలకు 42% రిజర్వేషన్లపై కోర్టు తీర్పులు కొలిక్కి వచ్చాకే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై తదుపరి నిర్ణయం తీసుకోవాలని నిర్ణంచిందన్నారు.

## బీహార్‌లో ఓట్ చోరీ సుస్పష్టం

హైదరాబాద్, (ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-నవంబర్ 17:

బీహార్‌లో దొడ్డి దారిన ఎన్డీయే టమి విజయం సాధించిందని టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్ ఆరోపించారు.. ఓట్ చోరీ నీ నిరసిస్తూ గాంధీ భవన్ ముందు యూత్ కాంగ్రెస్ నేత ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజ ఆకాంక్షలః5 అనుగుణంగా ఎన్నికజరగ్గారు. యువజన కాంగ్రెస్ చేపట్టిన ఈ కార్యక్రమం ప్రజల్ని చైతన్య వంతం చేసే విధముగా ఉందని కొనియాడారు. ఓట్ చోరీపై ప్రజచైతన్యవంతం చేస్తూ రాహుల్ గాంధీ ఎనలేని పోరాటం చేస్తున్నారన్నారు. ఓటు వితెలియక ఉండటం శోచనీయమన్నారు. బీహార్ ఎన్నికల్లో సామాన్యులః5 తెలియని విషయాఎన్నో ఉన్నాయన్నారు. ఓటు శాతం తక్కువగా వచ్చి ఎన్డీయే సీట్లు గెడం వెనక ఆంతర్యం ఏంటని ప్రశ్నించారు. బీహార్‌లో ఓట్ చోరీతో ఎన్డీయే టమికి సీట్లు వచ్చాయని ఆరోపించారు. ప్రజ అభీష్టానికి వ్యతిరేకంగా బీహార్‌లో ఎన్డీయే టమికి సీట్లు గెచుకుందన్నారు. దేశ భవిష్యత్ కి విఘాతం కలిగించే విధంగా ఓట్ చోరీ ఉందన్నారు. ఓట్ శాతం మహాఘాట్ బంధన్ కి ఎక్కువ వస్తే.. ఎన్డీయే టమికి సీట్లు పెరిగాయని మహేష్‌కుమార్ గౌడ్ అన్నారు.సెక్యుఓట్లను తొలఃఽంచారు.. ఓట్ చోరీ తో రాజ్యాంగానికి తూట్లు.. ఎలఃన్ కమిషన్ ఆఫ్ ఇండియా తీరు తెన్నుశోచనీయం.. అధికార బిజెపికి అనుంగా ఎలఃన్ కమిషన్ ఆఫ్ ఇండియా పని చేస్తుంది. దేశం బాగుపడాంటే ప్రజాస్వామ్య వికాపాడుకోవాల్సిన అవశ్యకత ఉంది.. అధికారం పరమావధిగా మోడీ అమిత్ షా ఓట్ చోరీకి పాలఃవడుతున్నారు.. బీహార్ ఎన్డీయే టమి గెపు అప్రజాస్వామికం.. ఓట్ చోరీ గురించి 8 ఏళ్ల క్రితమే పోరాడాం.. ఎలఃన్ కమిషన్ ఆఫ్ ఇండియా బీజేపీకి ఫ్రంట్ ఆర్గనైజర్ గా పనిచేస్తుంది.. రేపటి నుంచి తెంగాణలో ఓట్ చోరీ సంతకా సేకరణ ముమ్మరంగా జరుగుతుంది.. తెంగాణలో సర్ పేరిట ఓట్లు తొలఃఽంచే ప్రమాదం పొంచి ఉందని టీపీసీసీ ఛీఫ్ వ్యాఖ్యానించారు. భాజపా అధికారంలోకి రావడానికి అనేక రకాగా ఓట్లు తొలఃఽంచి చోరీకి పాలఃవడుతోందని తెంగాణ రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ధ్వజమెత్తారు. దేశవ్యాప్తంగా ఓటు చోరీపై కాంగ్రెస్ పార్టీ నిరసనతెనున్నట్లు చెప్పారు. ఓటు చోరీకి వ్యతిరేకంగా గాంధీభవన్‌లో తెంగాణ యువజన కాంగ్రెస్ మహా నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమానికి మంత్రి పొన్నంతో పాటు టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, పురు సీనియర్ నాయకుహాజరయ్యారు.





# సింగరేణి ఉద్యోగుల కోసం పోరాటం

ఖమ్మం, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-నవంబర్ 17:

డిపెండెంట్ ఉద్యోగాకాపాడుకోలేని స్థితిలో ఇప్పుడు ఉన్నామని జాగృతి అధ్యక్షురాకవిత వ్యాఖ్యచేశారు. డిసెంబర్ 13న సింగరేణి సీఎండీ కార్యాన్ని ముట్టడి చేయబోతున్నామని ఖమ్మం జిల్లాలో జాగృతి బాటలో కవిత ప్రకటించారు. సింగరేణి ఉద్యోగం ఒక కుటుంబానికి ఇన్సూరెన్స్ లాంటిదని... డిపెండెంట్ ఉద్యోగా కోసం పోరాటం చేస్తామన్నారు. సోమవారం సత్తుపల్లి జేవీఆర్ ఓసీ సింగరేణిలో కార్మికులః4తో కవిత మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రెండేళ్లుగా మెడికల్ బోర్డ్ కోసం కోట్లాడుతున్నామన్నారు. సింగరేణి గని కార్మికులః5 ఇన్‌కమ్ ట్యాక్స్ కట్ చేయాలః93 ప్రభుత్వాన్ని కోరుతున్నామని.. 'మీకోసం పోరాటం చేసే మాకు అండగా ఉండాలి అని కోరుతున్నాం' అని కవిత అన్నారు. కొత్త బొగ్గు బ్లాక్‌సింగరేణికి అందించాలః93 డిమాండ్ చేశారు. ఒంద్రం బొగ్గు బ్లాక్‌ప్రైవేట్ వ్యక్తులః5 వేం వేయడాన్ని ఒప్పుకునే ప్రస్త లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం సింగరేణికి అక్షరాలా రూ.40 వే కోట్ల అప్పు ఉందని తెలిపారు. సింగరేణి కార్మికు కోసం మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేయాలః93 కోరుతున్నామన్నారు. ఆసుపత్రి నిర్మాణం చేసే లోపు కార్పోరేట్ హాస్పిటల్స్‌లో వైద్యం అందించాలః93 డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ కార్మికుపెర్మినెంట్ అయ్యేలా ప్రయత్నం చేస్తామని తెలిపారు. బొగ్గు బావిలోకి దిగే ముందు మైసమ్మకు మొక్కుకుని జాగ్రత్తగా ఉండాలః93 కవిత సూచించారు.



# కుల, మత రాజకీయాలు శాశ్వతంగా నడవవు

సికింద్రాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి)-నవంబర్ 17:

కుల, మత రాజకీయాలు శాశ్వతంగా నడవవని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అభిప్రాయపడ్డారు. గెలిచినా, ఓడినా, అధికారంలో ఉన్నా, లేకపోయినా దశాబ్దాలుగా ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ బీజేపీ అని అభివర్ణించారు. ఇది తన వ్యక్తిగత అభిప్రాయమని అన్నారు. సికింద్రాబాద్ గాయత్రి గార్డెన్స్‌లో సోమవారం కంటోన్మెంట్ నామినేటెడ్ సభ్యురాలు బాణుక నర్మదతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో ఆరు నెలల నుంచి కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎన్నికల కార్యాచరణ ప్రారంభించాయన్నారు. బీజేపీ ఆలస్యంగా అభ్యర్థిని ప్రకటించడం వల్లనే జూబ్లీహిల్స్‌లో ఓడిపోయామన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ డబ్బులు, చీరలు పంపిణీ చేసి అధికార దుర్వినియోగానికి పాల్పడి గెలిచిందన్నారు. బిహార్‌లో బీజేపీ గెలుపు చరిత్రాత్మకమన్నారు. నగరంలో పాలనా వ్యవస్థ పూర్తిగా కుంటుపడిందని, డ్రైనేజీ వ్యవస్థ, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుధ్య నిర్వహణ సరిగా చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న రెండు పడకల ఇళ్లను అర్హులకు కేటాయించాలన్నారు. పేదల ఇళ్లను కూల్చొద్దని హైడ్రాను కోరారు. నగరంలో బస్తీలు, కొత్తగా ఏర్పడిన కాలనీల్లో పరిస్థితి దుర్భరంగా ఉందని, తాగునీటి సరఫరా లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు సంబంధించి మంత్రులు రెండేళ్లలో ఒక్క రివ్యూ కూడా నిర్వహించలేదని ఆరోపించారు. తాను స్వయంగా మంత్రి శ్రీధర్‌బాబు ఇంటికి వెళ్లి రైల్వే, స్థానిక సమస్యలపై వినతిపత్రాలు ఇచ్చానని తెలిపారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో తాగునీటి కనెక్షన్లు, లిఫ్టులు లేవన్నారు. నగరంలో గుంతల రోడ్లకు మరమ్మతులు చేయాలని ఈటల డిమాండ్ చేశారు. రూ.450 కోట్లతో చర్లపల్లి రైల్వే స్టేషన్‌ను ఆధునికీకరిస్తే, అక్కడికి వెళ్లిడానికి రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు వేయడం లేదన్నారు. ఉచిత బస్సు పథకానికి తాను వ్యతిరేకం కాదన్నారు. ఆటో డ్రైవర్లపై రాస్తున్న చలాన్లను ఆపాలని డిమాండ్ చేశారు. తాను రెండు రోజుల క్రితం ఒక పెళ్లికి వెళితే సీఎం వస్తున్నారని 35 నిమిషాలు ట్రాఫిక్‌ను ఆపారని గుర్తు చేశారు. బీజేపీ నాయకులు బీఎన్ శ్రీనివాస్, మల్లారెడ్డి, అజయ్‌కుమార్‌గౌడ్, రాకేష్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

